నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 6 అక్టోబర్ 2023
FRIDAY, OCTOBER 6, 2023 | RAJANNA SIRCILLA | పేజీలు : 12 PAGES

## నేడే 'సీఎం బ్రేక్‌ఫాస్ట్' ప్రారంభం

• మొగ్దుంపూర్‌లో ప్రారంభించనున్న మంత్రి గంగుల

విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకం మంగళవారం ప్రారంభం కానున్నది. కాగా, కరీంనగర్ మండలంలోని మొగ్ధుంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 9 గంటలకు రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖల మంత్రి గంగుల కమలాకర్ ప్రారంభించనున్నారు.

**- కరీంనగర్ రూరల్, అక్టోబర్ 5**



# నేడే హరీశ్‌రావు రాక

- కోరుట్ల, ఇబ్రహీంపట్నంలో అమాత్యుడి పర్యటన
- అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు
- సర్వం సిద్ధం చేసిన యంత్రాంగం
- రెండూ చోట్లా బహిరంగ సభలకు హాజరు

..IVలో



కోరుట్ల: మినీ స్టేడియంలో బహిరంగ సభ కోసం చేస్తున్న ఏర్పాట్లు







..మధ్యపేజీలో

# స్వపరిపాలన.. సరికొత్త ప్రగతి

### స్వరాష్ట్రంలో మారిన కోరుట్ల నియోజకవర్గ రూపురేఖలు

- విద్య, వైద్యంలో గణనీయమైన మార్పులు
- ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు కృషితో నిధుల వరద
- రూ.వందలాది కోట్లతో అభివృద్ధి పనులు
- ప్రభుత్వ పథకాల అమలులోనూ ముందంజ
- రెండు పట్టణాల్లో ప్రగతి పరుగులు
- ఆనందంలో సబ్బండవర్గాలు

జంట పట్టణాలతో విలసిల్లుతూ, సేద్యఖిల్లాగా పేరుగాంచిన కోరుట్ల నియోజకవర్గం ప్రగతి పథంలో పయనిస్తున్నది. సమైక్య పాలనలో అభివృద్ధికి ఆమడదూరంలో మగ్గిన ఈ ప్రాంతం, స్వరాష్ట్రంలో, జిల్లాల పునర్వ్యవస్థీకరణ తర్వాత అన్నింటా దూసుకెళ్తున్నది. విద్య, వైద్యంలో రెట్టించిన పురోగతి సాధించడంతోపాటు కోరుట్ల, మెట్‌పల్లి రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుతో పాలన చేరువైంది. పేదలకు అద్దాల్లాంటి రహదారులు, పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు, గడపగడపకూ స్వచ్ఛమైన జలం ఇలా.. ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు కృషితో ఇంటింటికీ సంక్షేమ ఫలం.. వందలాది కోట్లతో కండ్ల ముందే అభివృద్ధి జరుగుతున్నది. రాష్ట్రంలోనే అత్యధిక ఆసరా పింఛన్లు, సీఎంఆర్‌ఎఫ్, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ కింద లబ్ధిపొందుతున్న ప్రాంతాల్లో ముందంజలో నిలిచి, సబ్బండవర్గాల్లో సంతోషాన్ని నింపుతున్న నియోజకవర్గంపై 'నమస్తే' ప్రత్యేక కథనమిది.

**- మెట్‌పల్లి, అక్టోబర్ 5**








మంథని: ప్రజా ఆశీర్వాద యాత్ర ముగింపు సభలో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

# వచ్చేది బీఆర్‌ఎస్ సర్కారే

- ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే గుడిసెలు లేని మంథనిని చేస్తాం
- ఇంటింటికీ పథకాలు చేరవేస్తూ, ట్రస్టు ద్వారా మరింత సేవ చేస్తా • కాంగ్రెస్ అంటేనే స్కాంగ్రెస్
- ఇందిరమ్మ ఇండ్ల పేరిట భారీ అవినీతి చేసింది
- ప్రజా ఆశీర్వాదయాత్ర ముగింపు సభలో జడ్పీ చైర్మన్, మంథని బీఆర్‌ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్
- ముగిసిన 311 కిలోమీటర్ల యాత్ర

..2లో

### నిబంధనల ప్రకారమే

# తమిళ నాడుకు బియ్యం ఎగుమతి

- ఎక్కడా అక్రమాలకు పాల్పడడం లేదు
- రైస్‌మిల్లర్లపై తప్పుడు ప్రచారం సరికాదు
- మమ్మల్ని అభాసుపాలు చేయొద్దు
- కరీంనగర్ రైస్‌మిల్లర్ల సంఘం అధ్యక్షుడు నర్సింగరావు
- దుష్ప్రచారం మానుకోవాలి : ప్రధాన కార్యదర్శి కరుణాకర్

..IVలో



కరీంనగర్: మాట్లాడుతున్న రైస్‌మిల్లర్ల సంఘం అధ్యక్షుడు బోయినపల్లి నర్సింగరావు, ప్రధాన కార్యదర్శి కరుణాకర్

# మళ్లీ గెలిపిస్తే మరింత అభివృద్ధి

- కాంగ్రెస్, బీజేపీని గెలిపిస్తే అంధకారమే
- రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖల మంత్రి గంగుల కమలాకర్
- పలు డివిజన్లలో అభివృద్ధి పనులకు భూమిపూజ

.. 2లో



కరీంనగర్: 39వ డివిజన్‌లో పర్యటిస్తున్న మంత్రి గంగుల , మేయర్ సునీల్‌రావు

## కరీంనగర్‌లో ఇస్కాన్ ఆలయం

- సీఎం కేసీఆర్ సహకారంతో మూడెకరాల స్థలం
- ఇస్కాన్ ఆధ్వర్యంలో ₹20 కోట్లతో గొప్పగా శ్రీకృష్ణుడి క్షేత్ర నిర్మాణం • రేపు తెలంగాణ చౌక్ నుంచి నిర్మాణ స్థలం వరకు శోభాయాత్ర
- నగరవాసులు తరలివచ్చి విజయవంతం చేయాలి
- మంత్రి గంగుల కమలాకర్

.. 8లో